మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు

రాజరాజేశ్వరీదేవి ఆలయంలో పూజల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

కమాన్‌చౌరస్తా/తిమ్మాపూర్, డిసెంబర్ 27: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ రాజరాజేశ్వరీదేవి ఆలయంలో బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మంత్రికి అమ్మవారి ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఉపాధ్యాయ దంపతుల బదిలీల కోసం మంత్రికి వినతి

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 27 : ఉపాధ్యాయ దంపతుల బదిలీలు వెంటనే జరిపించాలని కరీంనగర్ జిల్లాలోని స్పౌజ్ ఉపాధ్యాయులు బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి కోరారు. స్పందించిన మంత్రి మాట్లాడుతూ, ఉపాధ్యాయ దంపతుల బదిలీల అంశం కేంద్ర ప్రభుత్వ గెజిట్‌లో ఉన్నందున త్వరలోనే వాటిని పూర్తి చేసేలా ఆయా శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇక్కడ కరీంనగర్ జిల్లా స్పౌజ్ ఫోరం బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి , జీవన్ రెడ్డి, లక్ష్మీపతి ఉన్నారు.

దుర్గామాత ఆలయానికి విరాళం

విరాళం అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి

చొప్పదండి, డిసెంబర్ 27: మండల కేంద్రంలో నూతనంగా చేపట్టిన దుర్గామాత ఆలయ గేట్ నిర్మాణానికి కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి రూ.26,116 విరాళాన్ని బుధవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, బత్తిని సంపత్, ఆలయ నిర్వాహకులు చీకట్ల లచ్చయ్య, నలుమాచు రామకృష్ణ, గంగయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

పల్లె దవాఖానలతో సర్కారు వైద్యం చేరువ

సైదాపూర్, డిసెంబర్ 27: పల్లె దవాఖానలతో ప్రజలకు సర్కారు వైద్యం మరింత చేరువవుతుందని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎక్లాస్‌పూర్‌లో రూ.15 లక్షలతో చేపట్టిన పల్లె దవాఖాన నిర్మాణ పనులను సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకట్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఎంపీటీసీ కునమల్ల విజయ, ఉపసర్పంచ్ మాలతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ప్రజా పాలన'కు ఏర్పాట్లు పూర్తి

కరీంనగర్ బల్దియా కార్యాలయం

- నగరంలో నేటి నుంచి ప్రతి రోజూ పది డివిజన్లలో కార్యక్రమం
- ఎంపిక చేసిన కేంద్రాల వద్ద టెంట్‌తోపాటు ఆరు కౌంటర్లు
- దివ్యాంగులు, వృద్ధుల కోసం వీల్ చైర్లు

కార్పొరేషన్, డిసెంబర్ 27: కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు పది రోజుల పాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. అయితే ప్రజా పాలన కార్యక్రమాన్ని నగరపాలక సంస్థలో జనవరి 4 వరకే పూర్తి చేసే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. ప్రతి రోజూ 10 డివిజన్ల చొప్పున ఆరు రోజుల్లో అన్ని డివిజన్లలో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ప్రతి డివిజన్‌కు ఓ ఉన్నతాధికారితో పాటు ఏడుగురు సిబ్బందితో కలిసి ఓ టీమ్‌ను సిద్ధం చేశారు. ఈ టీమ్‌తో పాటు విద్యుత్, సివిల్ సప్లయ్, రెవెన్యూ, విద్యా శాఖకు చెందిన సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారు. వీరు తమకు కేటాయించిన డివిజన్లలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుంచి 6 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆయా డివిజన్లలో ఎంపిక చేసిన కేంద్రాల్లో టెంట్‌తో పాటు ప్రత్యేకంగా 6 కౌంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం అందించే దరఖాస్తు పత్రంతో పాటు ఇతర అంశాలపై వచ్చే దరఖాస్తులను సైతం స్వీకరించేందుకు ప్రత్యేకంగా కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రతి కేంద్రం వద్ద వీల్ చైర్ అందుబాటులో ఉంచుతున్నారు. మంచినీటి సదుపాయం కల్పిస్తున్నారు. అలాగే దరఖాస్తుల్లో వచ్చే సందేహాలను తీర్చేందుకు కూడా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోయేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ప్రతి డివిజన్‌లో ఏఏ ప్రాంతాల్లో దరఖాస్తులు తీసుకుంటున్నారన్న విషయంపై మహిళా సంఘాల ద్వారా ప్రజలకు సమాచారం చేరవేస్తున్నారు.

ప్రజా పాలన నిర్వహించే ప్రాంతాలు

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గురువారం ఒకటో డివిజన్‌లో తీగలగుట్టపల్లిలోని జెడ్‌పీహెచ్‌ఎస్‌లో, 6వ డివిజన్‌లోని జిల్లా వజ్రమ్మ ఫంక్షన్ హాల్‌లో, 12వ డివిజన్‌లో భగత్ నగర్‌లోని శివాలయం వద్ద, 14వ డివిజన్‌లో రాజీవ్‌పార్కు సమీపంలో, 18వ డివిజన్‌లో పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 20వ డివిజన్‌లో పాత గ్రామ పంచాయతీ కార్యాలయం, 25వ డివిజన్‌లో ప్రజాభవన్ మైత్రి కన్వెన్షన్ వద్ద, 33వ డివిజన్‌లో పోలీస్ క్వార్టర్స్‌లోని ప్రభుత్వ స్కూల్‌లో, 42వ డివిజన్‌లో వావిలాలపల్లి మున్సిపల్ పార్కులో, 45వ డివిజన్‌లో కృష్ణ మందిర్ చౌరస్తాలో దరఖాస్తులు స్వీకరించనున్నారు.

జమ్మికుంట పట్టణంలో..

జమ్మికుంట, డిసెంబర్27: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 30 వార్డుల్లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. 1, 2వ వార్డులు యూపీఎస్ ధర్మారం, 3వ వార్డు రామన్నపల్లి పాత జీపీ, 4వ వార్డు కొత్తపల్లి పాత జీపీ, 5వ వార్డు జమ్మికుంట బాలుర పాఠశాల, 6,7వ వార్డులు జమ్మికుంట బాలికల పాఠశాల, 8,9,10,11వ వార్డులు మోత్కులగూడెం పాఠశాల, 12వ వార్డు బాలికల పాఠశాల(ప్రైమరీ), 13,14వ వార్డులు ఆబాది పాఠశాల, 15వ వార్డు కేశవాపూర్ పాఠశాల, 16వ వార్డు చర్చి కాలనీ పాఠశాల, 17, 18, 20వ వార్డులు కొత్తపల్లి పాఠశాల, 19వ వార్డు కొత్త పల్లి పాత జీపీ, 21వ వార్డు బాలుర పాఠశాల, 22వ వార్డు ఉర్దూ మీడియం స్కూల్, 23వ వార్డు ఎమ్మార్సీ, 24వ వార్డు బాలికల పాఠశాల, 25,26వ వార్డులు డిగ్రీ కళాశాల, 27, 28, 29వ వార్డులు జూనియర్ కాలేజీ, 30వ వార్డుకు సంబంధించి బాలుర పాఠశాలలో దరఖాస్తులు తీసుకుంటారని కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.

జమ్మికుంట మండలంలో..

మండలంలో 20 గ్రామ పంచాయతీలున్నాయి. ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు తీసుకుంటారు. 28న అంకుశాపూర్, బిజిగిషరీఫ్, గండ్రపల్లి, జగ్గయ్యపల్లిలో, 29న కోరపల్లి, మాచనపల్లి, మడిపల్లి, నాగారంలలో, 30న నాగంపేట, నగురం, పాపయ్యపల్లి, పాపక్కపల్లిలో, జనవరి 2న పెద్దంపల్లి, సైదాబాద్, శంభునిపల్లి, శాయంపేటలో, 3న తనుగుల, వావిలాల, వెంకటేశ్వర్లపల్లి, విలాసాగర్ గ్రామాల్లో అర్జీలు తీసుకుంటామని ఎంపీడీవో కల్పన వెల్లడించారు.

ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట, డిసెంబర్ 27: ఈనెల 28 నుంచి వచ్చే నెల 3 వరకు గ్రామాల్లో జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శంకర్ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 28న బోగంపాడు, బుజునూర్, ఇల్లందకుంట, 29న చిన్నకోమటిపల్లి, గడ్డివాణిపల్లి, కనగర్తి, లక్ష్మాజీపల్లి, 30న మల్లన్నపల్లి, మల్యాల, మర్రివాణిపల్లి, పాతర్లపల్లి, వచ్చే నెల 2న రాచపల్లి, సీతంపేట, సిరిసేడు, శ్రీరాంలపల్లి, 3న టేకుర్తి, వాగొడ్డురామన్నపల్లి, వంతడుపులలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వీణవంకలో..

వీణవంక, డిసెంబర్ 27: ప్రజాపాలన కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. పదిరోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆరు పథకాలు, ఇతర అంశాలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి డీఈ పీఆర్ మహేశ్వర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున హాజరుకానున్నట్లు తెలిపారు. నేడు వీణవంక, చల్లూరు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

చోరీ వెనుక అనుమానాలెన్నో..

రిజిస్ట్రేషన్ కార్యాలయం

- రిజిస్ట్రేషన్ ఆఫీసులో రికార్డుల చోరీకి కారకులెవరు?
- పోలీసుల విచారణ ముమ్మరం

కలెక్టరేట్, డిసెంబర్ 27: రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాలయంలో ఆదివారం జరిగిన చోరీ ఘటనపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అర్ధరాత్రి ఆఫీసు తాళాలు పగులగొట్టి, అగంతకుడికి కావాల్సిన రికార్డులు మాత్రమే తస్కరించడం వెనుక ఏదో మతలబు దాగి ఉండవచ్చని తీవ్ర చర్చ జరుగుతున్నది. 50 నుంచి 60 ఏండ్ల క్రితం నాటి రికార్డులే అపహరణకు గురైనట్లు తెలుస్తుండగా, వాటి గురించి పక్కాగా తెల్సిన వ్యక్తి మాత్రమే ఈ పని చేసే అవకాశముందని అనుమానం కార్యాలయ వర్గాల్లో వ్యక్తమవుతున్నది. సదరు అగంతకుడికి రికార్డు గదిపై ఇది వరకే అవగాహన ఉందా..? లేక తమ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బందిలో ఎవరైనా సహకరించారా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి రికార్డు గదిలోకి బయటి వ్యక్తులను ఎవరిని అనుమతించరు. అయితే, ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిన పలు సందర్భాలు లేకపోలేదన్న చర్చ జరుగుతున్నది. పాత రికార్డుల జిరాక్స్ ప్రతుల కోసం తరచూ కొంతమంది వస్తుంటారని, సిబ్బంది ఇతర పనుల్లో బిజీగా ఉండే క్రమంలో గత పరిచయాల దృష్ట్యా వారికి అవసరమైన రికార్డులు నేరుగా పరిశీలించుకునే అవకాశం కూడా కల్పించిన సందర్భాలున్నాయని టాక్. మరోవైపు రిజిస్ట్రేషన్లు, ఇతర డాక్యుమెంట్లలో దళారులుగా పనిచేసే వారిలో కొంతమందికే ఆ శాఖలోని ఉద్యోగులు, సిబ్బంది సహకరిస్తుంటారని, ఈ క్రమంలో కోపం పెంచుకున్న మిగతావారు రికార్డులు చోరీ చేసి సదరు ఉద్యోగులను బద్నాం చేయాలని చేసి ఉండవచ్చనే కార్యాలయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఎందుకంటే.. 50 నుంచి 60 ఏండ్ల క్రితం నాటి రికార్డుల డిజిటలైజేషన్ గతంలోనే పూర్తిచేశారు. ఆ విషయం అందరికీ తెలిసిందే. ఇలాంటప్పుడు అవి దొంగలించినా ఎలాంటి ప్రయోజనం ఉండదని, ఇది కొందరు కావాలనే చేసి ఉండవచ్చనే అనుమానాలు బలపడుతుండగా, పోలీసులు కూడా ఈ కోణంలోనే విచారణ చేస్తున్నట్లు తెలుస్తున్నది. మంగళవారం మధ్యాహ్నం ఇదే అంశంపై విచారణ చేసినట్లు సమాచారం. రియల్ భూంతో రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజూ వందలాది రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా, ఇటీవలి కాలంలో లావాదేవీలపై కార్యాలయ సిబ్బందిపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగుల మధ్య విభేదాలు పొడచూపి, రిజిస్ట్రార్ కార్యాలయమే వివాదాలమయంగా మారిందని ప్రచారం జరుగుతున్నది. గతంలో స్టాంపు పేపర్ల కుంభకోణం, నకిలీ చలాన్ల విషయంలో పలువురు అధికారులు సస్పెండ్ కావడం, ఇటీవల ఇద్దరు అధికారుల మధ్య లావాదేవీల్లో వచ్చిన తేడాతో ఒకరిపై వేటు కూడా పడింది. ఈ నేపథ్యంలో చోరీ ఘటన, మరోవైపు కార్యాలయంలో అంతర్గత విభేదాలపై ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే పోలీసులు, ఇటు ఆ శాఖ ఉన్నతాధికారులు లోతుగా విచారణ జరిపితే తప్ప వాస్తవాలు బయటపడే అవకాశం లేదని ఆ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

వైభవంగా అయ్యప్ప తెప్పోత్సవం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 27 : జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్ హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయంలో బుధవారం అర్చకులు మంగళంపల్లి రాజేశ్వర శర్మ, చాణక్య.. దాతల సహకారంతో తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం మండల పూజ సందర్భంగా గణపతి హోమం, స్వామివారికి ఫల పంచామృతాలతో విశేష అభిషేకాలు చేశారు. మానేరు నది జలాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. సాయంత్రం మహా పడిపూజ అనంతరం అల్పాహారం ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో కే కాంతారెడ్డి తెలిపారు.

రైతులకు సన్మానం

హుజూరాబాద్ రూరల్/ టౌన్, డిసెంబర్ 27: పట్టణ సమీపంలోని కేసీ క్యాంపు రైతు వేదికలో జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సాగులో ఆదర్శంగా నిలుస్తున్న రైతులను అలయన్స్ క్లబ్ హుజూరాబాద్ 137/ఏ శాఖ ఆధ్వర్యంలో సత్కరించారు. ఎస్ఐ సాంబయ్య, ఏఈవో సతీశ్ రెడ్డి, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల మనోజ్, ఉపాధ్యక్షుడు తూముల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవ రావు, కోశాధికారి సంపత్ రెడ్డి, సభ్యులు సంపత్ రావు, డాక్టర్ తొగరు విద్యాసాగర్, కన్నయ్య, నాగరాజుతో పాటు, గౌరీ శంకర్, ఆర్ తిరుపతి రెడ్డి, శ్రీహరి, బాబు, స్వామి, ఐలయ్య, కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా గజ్జెల లక్ష్మణ్

తెలంగాణచౌక్, డిసెంబర్27: ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా అధ్యక్షుడిగా గజ్జెల లక్ష్మణ్ మాదిగ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశాల మేరకు సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో గజ్జెల లక్ష్మణ్‌కు రాష్ట్ర కోర్ కమిటీ నాయకులు గుర్రాల శ్రీనివాస్‌మాదిగ, కొండ్రా శంకర్ మాదిగ, మోహన్ నియామక పత్రం అందజేశారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిగా దీకొండ రమేశ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా లింగంపల్లి లావణ్య, కార్యదర్శిగా తాటి చామంతి, యూత్ అధ్యక్షుడిగా కుమారస్వామిని నియమించారు. జాతీయ కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు మల్లయ్య, రాజయ్య, జయంత్, శంకరబాబు, కుమారస్వామి, సతీశ్, రమేశ్ పాల్గొన్నారు.

బీరప్ప బోనాలు

చిగురుమామిడి, డిసెంబర్ 27: మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో కురుమ కులస్తుల ఇలవేల్పు బీరప్ప బోనాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కుల పెద్దలు పెద్ది బుచ్చయ్య, బండారి మల్లయ్య, గుడిసె లచ్చయ్య, తోకి మల్లయ్య, పెద్ది శ్రీకాంత్, వీరయ్య, మల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 27 : జిల్లా కేంద్రంలోని జాన్సన్ గ్లోబల్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న అక్షర ఇటీవల భారత్ ఆర్ట్ అండ్ అకాడమీ హైదరాబాద్‌లో నిర్వహించిన సామూహిక కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించగా, బుధవారం పాఠశాల డైరెక్టర్స్ మహిపాల్ రెడ్డి, వరప్రసాద్, హరికృష్ణ, రామిరెడ్డి, సంతోష్ రెడ్డి అభినందించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ, విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడమే తమ పాఠశాల ప్రత్యేకత అని చెప్పారు.

జాతరకు ఏర్పాట్లు చేయాలి

కార్పొరేషన్, డిసెంబర్ 27: ఫిబ్రవరి 21 నుంచి జరుగనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించి ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ సుధగోని మాధవి-కృష్ణాగౌడ్ అన్నారు. జాతరకు సంబంధించి బుధవారం దేవాలయ ఈవో, ఆలయ చైర్మన్‌తో కలిసి పరిశీలించారు. కార్పొరేటర్ రాజశేఖర్, తదితరులున్నారు.

నేటి నుంచి ప్రజాపాలన కార్యక్రమం

కరీంనగర్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): జిల్లాలో గురువారం నుంచి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి, చిగురుమామిడిలో ఉదయం, మధ్యాహ్నం, చొప్పదండి మండలం ఆర్నకొండ, భూపాలపట్నం, చాకుంటలో ఉదయం నిర్వహిస్తారని వెల్లడించారు. ఇల్లందకుంట మండలం బుజునూర్‌లో ఉదయం, ఇల్లందకుంటలో ఉదయం, మధ్యాహ్నం, గంగాధర మండలం ఆచంపల్లి, చిన్నాచంపల్లి, బూరుగుపల్లి, చర్లపల్లి, గన్నేరువరం మండలం చాకలివానిపల్లి, చీమలకుంటపల్లిలో ఉదయం నిర్వహిస్తారని తెలిపారు. గన్నేరువరంలో ఉదయం, మధ్యాహ్నం, హుజూరాబాద్ మండలం బొంతలపల్లి, చిన్న పాపయ్యపల్లి, జమ్మికుంట మండలం అంకుషాపూర్, బిజిగిరి షరీఫ్, గందరపల్లి, జగ్గయ్యపల్లిలో ఉదయం, కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్, చామనపల్లిలో ఉదయం, మధ్యాహ్నం దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. కొత్తపల్లి మండలం ఆసీఫ్‌నగర్, బద్దిపల్లి, రామడుగు మండలం రామడుగు, దేశరాజుపల్లి, శంకరపట్నం మండలం కేశవపట్నం, మొలంగూర్, తిమ్మాపూర్ మండలం తిమ్మాపూర్, రామకృష్ణ కాలనీలో ఉదయం, మధ్యాహ్నం నిర్వహిస్తారని తెలిపారు. సైదాపూర్ మండలం ఆకునూర్, ఆరెపల్లిలో మధ్యాహ్నం, అమ్మనగుర్తిలో ఉదయం, వీణవంక మండలం వీణవంక, చల్లూరులో ఉదయం, మధ్యాహ్నం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. హుజూరాబాద్ మున్సిపాలిటీలోని వార్డు నంబరు 1, 3లో ఉదయం, 2, 4 వార్డుల్లో మధ్యాహ్నం, కొత్తపల్లి పట్టణంలోని ఒకటో వార్డులో ఉదయం, చొప్పదండి పట్టణంలోని ఒకటో వార్డులో ఉదయం, 2వ వార్డులో మధ్యాహ్నం నిర్వహిస్తారని వెల్లడించారు. కరీంనగర్‌లోని 1, 6, 12, 14, 18, 20, 25, 33, 42, 45వ వార్డుల్లో ఉదయం, జమ్మికుంట పట్టణంలోని 1, 3వ వార్డులో ఉదయం 2, 4వ వార్డులో మధ్యాహ్నం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాములోరి అక్షింతలతో శోభాయాత్ర

చొప్పదండి, డిసెంబర్27: అయోధ్యరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు పిలుపు మేరకు బుధవారం మండలకేంద్రంలో శ్రీ కృష్ణ సమితి, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వాముల ఉత్సవ విగ్రహాలు, అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర పట్టణంలోని ప్రధాన ఆలయాలగుండా సాగింది. శోభాయాత్రలో సాయిబాబా, సరస్వతీ మహిళాసేవా సమితి సభ్యుల కోలాటాలు, హనుమాన్, సాయిభజన, మార్కండేయ భజన మండలి సభ్యుల భజన సంకీర్తనలు అలరించాయి. శ్రీ కృష్ణ సమితి, వీహెచ్‌పీ సభ్యులు, భజన మండళ్ల సభ్యులు పాల్గొన్నారు.

శంకరపట్నం, డిసెంబర్ 27: అయోధ్య రాములోరి అక్షింతలు కేశవపట్నం హనుమాన్ ఆలయానికి రాగా, రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకుడు వెంకటేశ్వరాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని 24 గ్రామాల ట్రస్ట్ బాధ్యులకు అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అనిల్, రామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కన్వీనర్ తనుకు ఓంకారం, హనుమాన్ ఆలయ చైర్మన్ తనుకు ఓంకారం, ట్రస్ట్ సభ్యులు, నాయకులు, భక్తులు రాజయ్య, బాబన్న, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, సమ్మిరెడ్డి, ఐలయ్య, వెంకటేశం, రాజిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

దత్తత ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలి

కలెక్టరేట్, డిసెంబర్ 27 : దత్తత ప్రక్రియపై అవగాహన పెంపొందించుకుని, ఆశ్రమాల్లోని చిన్నారులను పిల్లలు లేని తల్లిదండ్రులకు చేర్చే ప్రక్రియను సులభతరం చేయాలని జిల్లా మహిళా సంక్షేమాధికారి ఎం.సరస్వతి సూచించారు. తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ, వేర్ ఆర్ ఇండియా చిల్డ్రన్, తెలంగాణ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పిల్లల దత్తత ప్రక్రియపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించేందుకు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. వేర్ ఆర్ ఇండియా చిల్డ్రన్ ప్రాజెక్టు అసోసియేట్ ప్రేమలతరెడ్డి, ప్రాజెక్టు అసోసియేట్ ఇన్‌చార్జి బొట్ల రమేశ్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్లు ధనలక్ష్మి, అంజయ్య, సభ్యులు రెండ్ల కళింగ శేఖర్, రాధా, అర్చనారెడ్డి, డీసీపీవో శాంత, హరీశ్, ఉమ్మడి జిల్లా పరిధిలోని చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్ల సభ్యులు, ఇన్‌చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు మానేరు విద్యార్థులు

కొత్తపల్లి, డిసెంబర్ 27: కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నేటి నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న 67వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్-17 బాలబాలికల జూడో చాంపియన్‌షిప్ పోటీలకు కరీంనగర్ మంకమ్మతోటలోని మానేరు పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో 44 కేజీల విభాగంలో బింగి సన్విత, 70 కేజీల లోపు విభాగంలో అమన్ రెడ్డి అద్వితీయ ప్రతిభ చూపి, బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ సరితా రెడ్డి, పీఈటీలు మహేందర్, జహేదతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

జాతీయ రైఫిల్ షూటింగ్ పోటీలకు జిల్లా విద్యార్థి

కొత్తపల్లి, డిసెంబర్ 27 : జాతీయ జూనియర్ కళాశాలల రైఫిల్ షూటింగ్ పోటీలకు జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న కే మైక ఎంపికయ్యాడు. ఈ నెల 15 నుంచి 17 వరకు హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ షూటింగ్ రేంజ్‌లో నిర్వహించిన అండర్-19 ఎస్జీఎఫ్ జూనియర్ కళాశాలల ఎయిర్ రైఫిల్ విభాగంలో పోటీపడ్డ కే మైక అద్భుత ప్రతిభ చూపి, సిల్వర్ మెడల్ సాధించడంతో పాటు జాతీయ రైఫిల్ షూటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. గురువారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో జాతీయ పోటీలకు ఎంపికైన కే మైకను కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ రమేశ్‌రెడ్డి, బాబురావు, జిల్లా రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్‌రావ్, ప్రసాద్, తోటి విద్యార్థులు అభినందించారు.

టీఎంఆర్ఆర్‌ఏ అధ్యక్షుడిగా విద్యాసాగర్

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 27 : తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకులాల ప్రిన్సిపాల్స్ సంఘం ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా బుధవారం ఆవిర్భవించింది. ఈ సంఘానికి నూతన అధ్యక్షుడిగా కే విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ తాజుద్దీన్, ఉపాధ్యక్షులుగా కే సురేశ్, లావణ్య రెడ్డి, సభ్యులుగా పీ సంపత్, నిర్మల, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జిగా వీర్ల మహేశ్, కార్యవర్గ సభ్యురాలిగా సరిత ఎన్నికయ్యారు. జిల్లా ఇన్‌చార్జి మహేశ్ మాట్లాడుతూ, మైనారిటీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకులాల అభివృద్ధే ధ్యేయంగా ప్రిన